GHMC hmda TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
ఆదివారం 13-09-2026 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



## రాజకీయ రగడలో మసకబారుతున్న

# చట్టసభల ప్రతిష్ఠ

**క్రైమ్ మిర్రర్, యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:-**

**అధికార, ప్రతిపక్షాల ఘర్షణలతో పక్కదారి పడుతున్న ప్రజా సమస్యలు**

**కుల రాజకీయాలు, 'శుద్ధి--సంప్రోక్షణ'లతో దిగజారుతున్న రాజకీయ సంస్కృతి**

చట్టసభ అంటే ప్రజల సమస్యలపై చర్చించే వేదిక. ప్రభుత్వాన్ని ప్రశ్నించే స్థలం. ప్రజలకు జవాబుదారీగా పాలన సాగించే ప్రజాస్వామ్య వ్యవస్థ. కానీ తెలంగాణ శాసనసభలో చోటుచేసుకుంటున్న కొన్ని పరిణామాలు ఈ స్ఫూర్తికి భిన్నంగా కనిపిస్తున్నాయి. అధికార, ప్రతిపక్షాల మధ్య ఘర్షణలు, నినాదాలు, నిరసనలు, ఆరోపణలు, ప్రత్యారోపణలతో సభా సమయం గడిచిపోతోంది. ఫలితంగా అసలు ప్రజా

మిగతా 2లో




**నగరంలో 21 కిలోల ఎండు గంజాయి స్వాధీనం..**

# నలుగురు అరెస్ట్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** నగరంలో ఎండు గంజాయిని విక్రయిస్తున్న నలుగురు సభ్యులు గల ముఠాను హబీబ్ నగర్ పోలీసులు పట్టుకున్నారు. వారి వద్ద నుంచి 21 కిలోల గంజాయిని, రూ. 25వేల నగదును స్వాధీనం చేసుకున్నామని ఆసిఫ్‌నగర్ డివిజన్ అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ కె శ్రీనివాస్ వెల్లడించారు. ఈ కేసులో నలుగురు నిందితులను అరెస్టు చేశామని వివరించారు. మహారాష్ట్రకు చెందిన సందీప్ నంద కిషోర్, రాహుల్ రాజేశ్ పాటిల్ అనే ఇద్దరు యువకులు మహారాష్ట్రలో తక్కువ ధరకు గంజాయి కొనుగోలు చేసి హైదరాబాద్‌లోని మంగల్‌బస్తీకి చెందిన కాంబ్లె ఉమేశ్, కాంబ్లె సూరజ్‌కు అధిక ధరకు విక్రయిస్తున్నారని తెలిపారు. అందిన పక్కా సమాచారం మేరకు హబీబ్‌నగర్‌లో నిఘా పెట్టి గంజాయిని విక్రయిస్తుండగా నలుగురిని పట్టుకున్నామని పేర్కొన్నారు. వీరిపై ఎన్‌డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, అయితే దర్యాప్తులో నిందితుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అన్నారు. గంజాయి ముఠాను పట్టుకోవడంలో కృషి చేసిన పోలీసు అధికారులను, సిబ్బందిని అభినందించారు.

# వినాయక చవితి ఉత్సవాలకు సర్వం సిద్ధం

**పోలీస్ కమిషనరేట్ల పరిధిలో భారీ బందోబస్తు మండపాల వద్ద సీసీ కెమెరాలతో ప్రత్యేక నిఘా**

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ఐవినాయక చవితి ఉత్సవాలకు మహానగరం సిద్ధమైంది. పండుగకు ఒక్కరోజే సమయం ఉండడంతో ఇప్పటికే మండపాల నిర్వాహకులు గణేష్ విగ్రహాలను మండపాలకు తరలించారు. కాగా గణేష్ నవరాత్రులను పురస్కరించుకుని ఎలాంటి అవాంచనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు శాఖ పటిష్టమైన చర్యలు తీసుకుంటోంది. ముఖ్యంగా హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి కమిషనరేట్ల పరిధిలోని సున్నితమైన ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు అధికారులు వెల్లడించారు. మహానగరంలోని నాలుగు పోలీసు కమిషనరేట్ల పరిధిలో దాదాపు 20వేల మందికి పైగా పోలీసు బలగాలతో వినాయక నవరాత్రి ఉత్సవాలకు బందోబస్తు ఏర్పాట్లు నిర్వహిస్తున్నట్లు పోలీసు వర్గాలు తెలిపాయి.




2లో

# రాజకీయ రగడలో మసకబారుతున్న చట్టసభల ప్రతిష్ఠ

క్రైమ్ మిర్రర్, యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:-
సమస్యలపై ఏ నిర్ణయం తీసుకున్నారన్నదే ముఖ్యం.

**ప్రశ్నించడం ప్రతిపక్షం బాధ్యత**

ప్రభుత్వాన్ని నిలదీయడం ప్రతిపక్షం హక్కు మాత్రమే కాదు.. బాధ్యత కూడా. ఎన్నికల హామీల అమలు, ప్రభుత్వ విధానాలు, నిర్ణయాలపై ప్రశ్నించాలి. అయితే ప్రశ్నకు ఆధారం ఉండాలి. విమర్శకు విషయం ఉండాలి. నిరసనకు హద్దు ఉండాలి. సభను స్తంభింపజేయడం ద్వారా కొంతకాలం రాజకీయంగా వార్తల్లో నిలవొచ్చు. కానీ ప్రజా సమస్యలు పరిష్కారం కావు. ప్రతిపక్షం బలం నినాదాల తీవ్రతలో కాదు.. ప్రభుత్వాన్ని జవాబుదారీగా నిలబెట్టే ప్రశ్నల్లో ఉంటుంది. లోపాలను ఎత్తిచూపడంతోపాటు ప్రత్యామ్నాయ మార్గాలను సూచించినప్పుడే విమర్శకు విలువ ఉంటుంది.

**మెజారిటీ ఉన్నా.. జవాబుదారీ తప్పదు**

అధికార పక్షానికీ బాధ్యత తక్కువేమీ కాదు. ప్రజలు ఇచ్చిన మెజారిటీ పాలన సాగించేందుకు అధికారం ఇస్తుంది. అదే సమయంలో జవాబుదారీతనాన్ని కూడా కోరుతుంది.
ప్రతిపక్షం ప్రశ్నిస్తే ప్రభుత్వం సమాధానం చెప్పాలి. ఆరోపణలు వస్తే వాస్తవాలను వెల్లడించాలి. తప్పులు ఉంటే సరిదిద్దుకోవాలి. సభా నియమాలు ఉల్లంఘించినప్పుడు నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవచ్చు. కానీ ప్రతి రాజకీయ విభేదానికీ సస్పెన్షనే పరిష్కారంగా మారితే చర్చకు అవకాశం తగ్గుతుంది. ప్రతిపక్షం సభలో లేకపోవడం ప్రభుత్వానికి తాత్కాలికంగా సౌకర్యంగా ఉండొచ్చు. కానీ అది ప్రజాస్వామ్యానికి బలం కాదు.

**స్పీకర్ కుర్చీకి పక్షపాతం ఉండకూడదు**

శాసనసభను సజావుగా నడపడం స్పీకర్ బాధ్యత. సభా గౌరవాన్ని కాపాడేందుకు క్రమశిక్షణ అవసరం. అదే సమయంలో అధికార, ప్రతిపక్షాలకు సమాన అవకాశాలు కల్పించడం కూడా అంతే ముఖ్యం. ఖసభాపతిని అవమానించేలా వ్యవహరించడం ఎంత తప్పో.. సభాపతి నిర్ణయాలు పక్షపాతంగా ఉన్నాయనే భావన కలగడం కూడా అంతే ప్రమాదకరం. స్పీకర్ కుర్చీ ఏ పార్టీకి చెందినది కాదు.. అది శాసనసభకు చెందినది. అందుకే సభాపతి నిర్ణయాల్లో నిష్పాక్షికత స్పష్టంగా కనిపించాలి. సభపై ప్రజలకు




నమ్మకం నిలవాలంటే ఈ విశ్వాసం అత్యంత అవసరం.

**బయట ప్రజల గోడు.. లోపల రాజకీయ గోల**

రాష్ట్రంలో అనేక వర్గాలు తమ సమస్యలపై ఆందోళనలు చేస్తున్న సమయంలోనే చట్టసభలో రాజకీయ రగడ కొనసాగడం ఆందోళనకరం. తమ సమస్యలు సభలో చర్చకు వస్తాయని ప్రజలు ఆశిస్తారు. కానీ రాజకీయ ఆరోపణలు, ప్రత్యారోపణలే ఎక్కువ సమయం ఆక్రమిస్తే వారి ఆశలు నిరాశగా మారతాయి. విద్యార్థి ఫీజు ఎప్పుడు వస్తుంది? రైతుకు గిట్టుబాటు ధర ఎలా లభిస్తుంది? నిరుద్యోగ యువతకు ఎలాంటి అవకాశాలు కల్పిస్తారు? గ్రామానికి రహదారి ఎప్పుడు వస్తుంది? ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సదుపాయాలు ఎప్పుడు మెరుగుపడతాయి? ఇలాంటి ప్రశ్నలకు సమాధానాలు రావాలి.

**కులం రాజకీయ ఆయుధంగా మారకూడదు**

రాజకీయాల్లో కులం రంగు పెరుగుతుండటం మరో ఆందోళనకర పరిణామం. సామాజిక న్యాయంపై చర్చ జరగాలి. వెనుకబడిన వర్గాలకు అవకాశాలు కల్పించాలి. అసమానతలను తొలగించాలి. కానీ కులాన్ని రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించడం వేరు. ప్రత్యర్థిపై కుల ముద్ర వేయడం, ఒక వర్గాన్ని మరో వర్గానికి వ్యతిరేకంగా నిలబెట్టడం, కుల సమీకరణాల చుట్టూ రాజకీయాలను నడపడం సమాజాన్ని మరింత విభజిస్తుంది. కులం రాజకీయ ఆయుధంగా మారితే.. ప్రజా సమస్యలు వెనక్కి వెళ్లే ప్రమాదం ఉంది. ప్రజలను కులాలుగా చూడటం కాదు.. పౌరులుగా చూడటం రాజకీయ నాయకత్వం బాధ్యత.



## పర్యావరణ హితంగా చవితి జరుపుకుందాం: జీఎం రాధాకృష్ణ

**ఉద్యోగులు,ప్రజలకు ఉచితంగా మట్టి వినాయక విగ్రహాల పంపిణీ**

**మందమర్రి సెప్టెంబర్ 11(క్రైమ్ మిర్రర్):** పర్యావరణ పరిరక్షణతోనే మానవాళి మనుగడ సాధ్యమని, రాబోయే వినాయక చవితి పండుగను పర్యావరణ హితంగా జరుపుకోవాలని మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక సీఈఆర్ క్లబ్‌లో సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉద్యోగులు, స్థానిక ప్రజలకు ఉచితంగా మట్టి గణపతి విగ్రహాలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జీఎం ఎన్.రాధాకృష్ణ మాట్లాడుతూ... ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో తయారు చేసే విగ్రహాలను నీటిలో నిమజ్జనం చేయడం వల్ల జలాశయాలు తీవ్రంగా కాలుష్యానికి గురై, జలచరాలు మృత్యువాత పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రకృతిని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా మట్టి విగ్రహాలనే పూజించాలని కోరారు. కాలుష్య నివారణే ధ్యేయంగా మందమర్రి ఏరియాలో సింగరేణి నాటిన వేలాది మొక్కలే నేడు మహావృక్షాలుగా మారి పట్టణ ప్రజలకు స్వచ్ఛమైన ప్రాణవాయువును అందిస్తున్నాయని గుర్తుచేశారు.విఘ్నేశ్వర పూజ అంటేనే ప్రకృతి ఆరాధన అని, గణపతికి సమర్పించే 21 రకాల పత్రి కేవలం పూజా ద్రవ్యాలు మాత్రమే కాకుండా మానవాళికి ఆరోగ్యాన్ని ప్రసాదించే దివ్య మూలికలని వివరించారు. పర్యావరణ సమతుల్యతను చాటిచెప్పే ఈ పండుగను ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో, మట్టి వినాయకుడినే ప్రతిష్టించి జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్వో-టు-జీఎం జి.ఎల్.ప్రసాద్, శాంతిఖని ఏజెంట్ సంతోష్ కుమార్, డీజీఎం (పర్సనల్) సిహెచ్.అశోక్, ఏఐటీయూసీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఇ.రాజేశ్వరరావు, పర్యావరణ అధికారి వెంకట్ రెడ్డి, సీనియర్ పీవో సత్యనారాయణతో పాటు పలువురు అధికారులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

# వినాయక చవితి ఉత్సవాలకు సర్వం సిద్ధం

హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో సుమారు 8వేల మందికి పైగా బలగాలను రంగంలోకి దించినట్లు అధికారులు తెలిపారు. సైబరాబాద్ పరిధిలో 3వేలకు పైగా, మల్కాజిగిరి పరిధిలో 5749మంది, ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషరేట్ పరిధిలో 4వేలకు పైగా పోలీసు బలగాలతో గణేష్ బందోబస్తు చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. హైదరాబాద్ పరిధిలో సుమారు 32వేల వినాయక విగ్రహాలు, సైబరాబాద్ పరిధిలో సుమారు 12వేలు, మల్కాజిగిరి పరిధిలో 15వేలు, ఫ్యూచర్ సిటీ పరిధిలో 10వేల గణేస్ విగ్రహాలను ప్రతిష్టించనున్నట్లు పోలీసులు వెల్లడించారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈసారి గ్రేటర్ వ్యాప్తంగా సుమారు 9శాతం విగ్రహాలు పెరిగినట్లు పోలీసుల అంచనా.

**ఈ నిబంధనలు తప్పనిసరి...**

గణేష్ మండపాల నిర్వాహకులు భద్రతా చర్యలను తప్పనిసరిగా పాటించాలని పోలీసు అధికారులు సూచించారు. ముఖ్యంగా ట్రాఫిక్, అగ్నిమాపక, విద్యుత్, శబ్ద కాలుష్యం, పర్యావరణ నిబంధనలను పాటించాలని సూచించారు. రాత్రి సమయంలో మండపాల వద్ద కనీసం ఇద్దరు సభ్యులు ఉండేలా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. విద్యుద్ఘాతాలు వంటివి జరగకుండా జాగ్రత్తలు పాటించాలని, అగ్ని ప్రమాదాలు సంభవించకుండా తగిన జాగ్రతలు పాటించాలన్నారు. కాగా భద్రతా చర్యల్లో ఆధునిక ఏఐ ఆధారిత సాంకేతికతతో పాటు కమ్యూనిటీ భాగస్వామ్యాన్ని వినియోగిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

**సీసీ కెమెరాలతో ప్రత్యేక నిఘా**

గణేష్ ఉత్సవాల సందర్భంగా నాలుగు పోలీసు కమిషనరేట్ల పరిధిలోని సున్నిత ప్రాంతాల్లో సుమారు 50వేల సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ఒక్క మల్కాజిగిరి కమిషనరేట్ పరిధిలోనే సుమారు 5వేల సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు సీపీ సుమతి తెలిపారు. ఇవి కాకుండా ప్రతి గణేశ్ మండపం వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. విగ్రహాల ఊరేగింపులు, భక్తుల రద్దీ, సున్నిత ప్రాంతాలు, అత్యవసర పరిస్థితులను డ్రోన్ల ద్వారా పర్యవేక్షించి అవసరమైన ప్రాంతాలకు పోలీసు బలగాలను వేగంగా తరలించనున్నారు. మల్కాజిగిరి పోలీసు కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ నియంత్రణ కోసం సుమారు 1,200 మంది ట్రాఫిక్ సిబ్బందిని నియమించారు. ఉప్పల్ ఎక్స్ రోడ్, ఎల్‌బీనగర్ ఎక్స్ రోడ్, హబ్సిగూడ ఎక్స్ రోడ్, రాంపల్లి, కుషాయిగూడ, ఈసీఐఎల్ ఎక్స్ రోడ్, మలాజిగిరి, నేరేడ్‌మెట్, ప్యారడైజ్, ప్యాట్నీ, మారేడ్ పల్లి, సీటీవో, రసూల్ పురా, వైఎంసీఏ, తిరుమలగిరి తదితర ప్రాంతాలను కీలక ప్రాంతాలుగా గుర్తించి ప్రత్యేక ట్రాఫిక్ చర్యలు చేపడుతున్నారు. కమిషనరేట్ పరిధిలో సుమారు 27 నిమజ్జన ప్రాంతాలను గుర్తించారు. చెరువులు, బేబీ పాండ్లు, తవ్విన ట్యాంకులు, పోర్టబుల్ ట్యాంకులను నిమజ్జనం కోసం సిద్ధం చేస్తున్నారు. శామీర్‌పేట్ లేక్, సరూర్‌నగర్ లేక్, రాంపల్లి లేక్, ఉప్పల్ బేబీ పాండ్, ఎడులాబాద్ ట్యాంక్, సఫిల్‌గూడ బేబీ పాండ్ తదితర ప్రధాన నిమజ్జన ప్రాంతాల్లో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. 552 గణేశ్ మండపాల్లో 2,200 మంది సహచరి వాలంటీర్లు పోలీసులతో కలిసి పనిచేస్తూ భద్రత, క్రమశిక్షణ, ప్రశాంత వాతావరణంపై అవగాహన కల్పించనున్నారు.




## మట్టి వినాయకులని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం :మాజీ కార్పొరేటర్ సునీత రాము యాదవ్

**డివిజన్ ప్రజలకు మట్టి వినాయకుల ప్రతిమలు పంపిణీ**

**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి :** వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గౌతమ్ నగర్ డివిజన్ బి ఆర్ ఎస్ మాజీ కార్పొరేటర్ మేకల సునీత రామ యాదవ్ శనివారం సాయి నగర్ లోని కార్పొరేటర్ కార్యాలయం లో డివిజన్ ప్రజలకు మట్టి వినాయకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేట్ మేకల సునీత రాము యాదవ్ మాట్లాడుతూ మట్టి వినాయకులను పూజిద్దాం పర్యావరణ పరిరక్షణ కాపాడుదాం అన్నారు. ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ్ నగర్,దయానంద్ నగర్,ఏకలవ్య నగర్,గౌతమ్ నగర్,మల్లికార్జున్ నగర్,హనుమాన్పెట్ కాలనీ వాసులు పాల్గొన్నారు. బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు బైరు అనిల్ కుమార్, నాగేష్ గౌడ్, మర్రి శ్రీనివాస్, శెంకర్, చిట్టీ బాబు, లక్ష్మణ్ యాదవ్, విజయ్, గణేష్ నాయక్, సుధాకర్,లక్ష్మణ్ చారి, హబీబ్, విఘ్నేష్, హనుమాన్ గణేశ్వర్, భూమయ్య, మహిళా నాయకురాలు సుమతి, విజయలక్ష్మి, సరిత, లక్ష్మి,మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే నెల 7న సంగారెడ్డి లో డీజేఎఫ్ రాష్ట్ర మహాసభ

**విజయవంతం చేయాలని కాశపోగు జాన్ పిలుపు**

**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 12:** వచ్చే నెల 7వ తేదీన సంగారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న దళిత జర్నలిస్టుల పోరం 11వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంస్థ వ్యవస్థాపకులు కాశపోగు జాన్ పిలుపునిచ్చారు. శనివారం వనపర్తి జిల్లా కొత్తకోట పోలీస్ స్టేషన్‌లో ఎస్సై విక్రమ్, సెకండ్ ఎస్సై భాస్కర్ నాయుడు చేతుల మీదుగా మహాసభల వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా కాశపోగు జాన్ మాట్లాడుతూ.. దళిత జర్నలిస్టులకు ప్రభుత్వం నుంచి రావాల్సిన న్యాయమైన హక్కులు, డిమాండ్ల సాధన కోసం డీజేఎఫ్ నిరంతరం పోరాడుతోందన్నారు. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని, దళిత జర్నలిస్టులకు ఇంటి స్థలాలతో పాటు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. అర్హులైన జర్నలిస్టులకు హెల్త్ కార్డులు మంజూరు చేసి తక్షణమే అమల్లోకి తీసుకురావాలని, దళిత జర్నలిస్టులకు అభయహస్తం పథకం కింద సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని కోరారు. అక్రిడిటేషన్ కమిటీల్లో దళిత జర్నలిస్టులకు సముచిత ప్రాతినిధ్యం కల్పించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరగనున్న రాష్ట్ర మహాసభలకు దళిత జర్నలిస్టులందరూ పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు. అనంతరం ఎస్సై విక్రమ్‌ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ కార్యదర్శి ధనుష్, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్, డీజేఎఫ్ లీగల్ అడ్వైజర్ మునగారి కృష్ణ, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు మిషేక్, కాంగ్రెస్ పట్టణ మాజీ అధ్యక్షుడు మేస్త్రి శ్రీను, సీనియర్ జర్నలిస్టు ఈశ్వర్, దిశ రమేష్, బాలరాజు, లక్ష్మణ్, దాసు తదితరులు పాల్గొన్నారు.



# కడ్తాల్‌లో పర్యావరణహితానికి పెద్దపీట..

**2 వేల మట్టి వినాయకుల పంపిణీ**

**11 ఏళ్లుగా మట్టి గణపతుల పంపిణీ.. గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ సేవలు**




**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి(కడ్తాల్):** కడ్తాల్‌లో పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేస్తూ గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్, కడ్తాల్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో 2 వేల మట్టి వినాయక ప్రతిమలను శనివారం భక్తులకు ఉచితంగా పంపిణీ చేశారు. పట్టణంలోని మిల్క్ చిల్లింగ్ సెంటర్ ఎదుట నిర్వహించిన కార్యక్రమంలో వేద పండితులు శ్రీధర్ పంతులు, మూర్తి పూజలు నిర్వహించి భక్తులకు ఆశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా ఆమనగల్లు సింగల్ విండో చైర్మన్, గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా మాట్లాడుతూ.. “మట్టి గణపతులను పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం” అనే నినాదంతో గత 11 సంవత్సరాలుగా మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మట్టితో తయారు చేసిన వినాయక ప్రతిమలను పూజించడం ద్వారా మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుందని అన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన వినాయక ప్రతిమల నిమజ్జనం కారణంగా చెరువులు, కుంటలు కలుషితమయ్యే అవకాశం ఉందని, రసాయనాలతో కూడిన విగ్రహాల వినియోగాన్ని తగ్గించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మట్టి వినాయకులను నిమజ్జనం చేస్తే అవి తిరిగి మట్టిలో కలిసిపోయి పర్యావరణానికి ఎలాంటి హాని కలిగించవని తెలిపారు. “పర్యావరణహితం.. అందరి అభిమతం. మట్టితో బంధం.. భక్తితో రూపం” అనే భావనతో ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను పూజించాలని పిలుపునిచ్చారు. గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ గత 11 సంవత్సరాలుగా మట్టి వినాయకుల పంపిణీతో పాటు పలు సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజల్లో సామాజిక స్పృహను పెంపొందిస్తోందని పలువురు అభినందించారు. మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడం, కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో సేవా కార్యక్రమాలు చేపట్టడం వంటి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి బి. రామకృష్ణ, ట్రెజరర్ కర్ణాకర్, ఆర్యవైశ్య సంఘం రాజకీయ అధ్యక్షుడు అర్థం రవికుమార్, యువజన సంఘం అధ్యక్షుడు వీరేంద్ర గుప్తా, జిల్లా ఉపాధ్యక్షుడు అర్థం వాసుదేవులు, సభ్యులు సాయి, వీరేష్, నంద కిరణ్, పసుపుల వీరేష్, గుద్దేటి శ్రీను, రఘు, శ్రీకాంత్, కృష్ణయ్య, విజయ్ గుప్తా, రాష్ట్ర సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు లక్ష్మీనరసింహారెడ్డి, కౌన్సిలర్ ఎనుముల రమేష్, పద్మశాలి సంఘం అధ్యక్షుడు అమృతం పాండు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె. గోపీనాథ్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కంబాలపల్లి పరమేష్, గ్రామ కమిటీ అధ్యక్షుడు కడారి రామకృష్ణ, మాజీ ఎంపీటీసీ లచ్చిరాం నాయక్, జోగు వీరయ్య, ఉపసర్పంచులు మహేష్ యాదవ్, రామకృష్ణ, పాండు, మాజీ వార్డు సభ్యులు హెచ్ఆర్ మహేష్, రామచంద్రయ్య, న్యాయవాది సంతోష్, నాయకులు దాసు, సురేష్, రాయకంటి సురేష్, సిద్ది గారి సురేష్, హనుమాన్ యూత్ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, అశోక్ రెడ్డి, మాదారం మహేష్ గౌడ్, శ్రీశైలం ఆదివాసి, కిరణ్ ఆదివాసి, యశ్వంత్, మల్లేష్, యాదయ్య గౌడ్, కాంట్రాక్టర్ సాయి, మంగళపల్లి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజ్గిరి నియోజకవర్గంలో మారుతున్న రాజకీయ సమీకరణాలు

**గౌతమ్ నగర్‌పై 'హస్తం' గురి..**

**మైనంపల్లి మాస్టర్ ప్లాన్!**



**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి :** మల్కాజిగిరి మున్సిపల్ సర్కిల్ పరిధిలోని గౌతమ్ నగర్ డివిజన్‌పై కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలుస్తోంది. రానున్న కార్పొరేషన్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని డివిజన్‌లో పార్టీ బలోపేతంపై మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు కసరత్తు చేస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. గౌతమ్ నగర్‌లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలనే లక్ష్యంతో ఆయన వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నట్లు సమాచారం.ఇందులో భాగంగా డివిజన్‌లో వివిధ రంగాల్లో ప్రభావం ఉన్న నాయకులు,వ్యాపారవేత్తలు, సీనియర్ నేతలతో మంతనాలు సాగుతున్నట్లు తెలుస్తోంది. మైనంపల్లి ఆధ్వర్యంలో గౌతమ్ నగర్‌కు చెందిన ఠాగూర్ అరుణ్ సింగ్‌తో పాటు పలువురు నాయకులు కాంగ్రెస్‌లో చేరేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. అవకాశమిస్తే గెలిచి కానుకగా ఇస్తా:ఠాగూర్ అరుణ్ సింగ్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అవకాశం కల్పిస్తే గౌతమ్ నగర్ డివిజన్ నుంచి పోటీ చేసి విజయం సాధించి, ఆ విజయాన్ని మైనంపల్లి హనుమంతరావుకు కానుకగా అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఠాగూర్ అరుణ్ సింగ్ తన సన్నిహితుల వద్ద పేర్కొన్నట్లు సమాచారం. దీంతో గౌతమ్ నగర్‌లో రాబోయే ఎన్నికలపై రాజకీయ ఆసక్తి మరింత పెరిగింది. కాంగ్రెస్ పాలనపై ప్రశంసలు మంగళవారం తన కార్యాలయంలో నిర్వహించిన సన్నిహితుల సమావేశంలో అరుణ్ సింగ్ కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనపై ప్రశంసలు కురిపించినట్లు తెలిసింది. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల ద్వారా అన్ని వర్గాల ప్రజలు ప్రయోజనం పొందుతున్నారని ఆయన పేర్కొన్నట్లు సమాచారం. మల్కాజిగిరి నియోజకవర్గంలో దశాబ్దాలుగా కొనసాగుతున్న పలు దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి మైనంపల్లి హనుమంతరావు విశేషంగా కృషి చేశారని అరుణ్ సింగ్ పేర్కొన్నట్లు తెలిసింది. గౌతమ్ నగర్, మిర్జాల్‌గూడ డివిజన్ల పరిధిలో మౌలిక వసతుల కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కృషి అభినందనీయమని ఆయన వ్యాఖ్యానించారు.

# శేరిలింగంపల్లి ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు...



**క్రైమ్ మిర్రర్ శేరిలింగంపల్లి :** శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు శ్రీ సిద్ధి వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేసిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం శేరిలింగంపల్లి నియోజకవర్గ అధ్యక్షుడు వల్లెపు మాధవరావు. ప్రజల కష్టాలను పారదోలి సుఖ సంతోషాలతో వర్ధిల్లే విధంగా వినాయకుడి ఆశీర్వాదం ఉండాలని, రైతులకు మరియు వ్యాపారవేత్తలకు లాభసాటిగా వ్యాపారం ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని ఆయన తెలిపారు

# గ్యాస్ గోదాం తరలిస్తే ఊరుకునేది లేదు : బీఆర్ఎస్

**- మహాదేవపూర్‌లో బీఆర్ఎస్ నాయకుల ధర్నా**

**- భూపాలపల్లికి తరలింపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్**



**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో కొనసాగుతున్న జీసీసీ గ్యాస్ గోదాంను భూపాలపల్లికి తరలించే నిర్ణయాన్ని నిరసిస్తూ టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. గ్యాస్ గోదాంను భూపాలపల్లికి తరలిస్తే కాటారం డివిజన్ పరిధిలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. ఇప్పటికే మారుమూల ప్రాంతాల ప్రజలు గ్యాస్ కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుండగా, గోదాం మరింత దూరానికి తరలిస్తే సామాన్యులపై అదనపు భారం పడుతుందని పేర్కొన్నారు. మహాదేవపూర్ కేంద్రంగా గ్యాస్ గోదాం కొనసాగించడం వల్ల చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. ప్రజా ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని గోదాం తరలింపు నిర్ణయాన్ని ప్రభుత్వం పునఃపరిశీలించి, మహాదేవపూర్‌లోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. తరలింపు నిర్ణయాన్ని విరమించుకోకపోతే ప్రజలను సమీకరించి మరింత పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు, కేదారి గీత, యండి అలీమ్ ఖాన్, పోత వెంకటస్వామి, కలికోట దేవేందర్, తోట సుధాకర్, అరుణ, స్వప్న, అడప మల్లయ్య, కూరతోట రాకేష్, పెండ్యాల నర్సింహాస్వామి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పర్యావరణహిత వినాయకుడు మన బాధ్యత అనే సందేశంతో లార్డ్స్ విద్యార్థుల ర్యాలీ




**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** జిల్లెలగూడ లార్డ్స్ హై స్కూల్ లో వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో పర్యావరణ పరిరక్షణ సందేశంతో ఘనంగా నిర్వహించారు. ప్రీ-ప్రైమరీ మరియు ప్రైమరీ విభాగాల విద్యార్థులు ఈ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో అలరించడంతో పాటు, వినాయకుని మహత్యాన్ని తెలియజేస్తూ ఆకట్టుకునే స్కిట్, సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. చిన్నారుల నృత్యాలు, సంభాషణలు, నటన ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. సంప్రదాయ పండుగల ద్వారా చిన్నారుల్లో భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, నైతిక విలువల పట్ల అవగాహన పెంపొందించడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యంగా నిలిచింది. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, వినాయక చవితిని భక్తితో పాటు పర్యావరణ హితంగా జరుపుకోవాల్సిన అవసరాన్ని వివరించారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు, రసాయన రంగులు, ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి కలిగే నష్టాలను వివరించి, మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి ప్రకృతిని కాపాడాలని విద్యార్థులకు సూచించారు. పర్యావరణహిత వినాయకునిపై అవగాహన ర్యాలీ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా విద్యార్థులు పర్యావరణహిత వినాయకుడు మన బాధ్యత అనే సందేశంతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో విద్యార్థులు పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన ప్లకార్డులు, నినాదాలతో ప్రజల్లో చైతన్యం కలిగించారు. మట్టి వినాయకుడిని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం, పండుగను జరుపుకుందాం, ప్రకృతిని పరిరక్షిద్దాం వంటి సందేశాలతో ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ సిద్ధాల బీరప్ప మాట్లాడుతూ, పండుగలు కేవలం ఆచారాలకు మాత్రమే పరిమితం కాకుండా సమాజానికి మంచి సందేశాన్ని అందించేలా ఉండాలని, చిన్న వయస్సు నుంచే విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణ పట్ల బాధ్యతను పెంపొందించడం ఎంతో అవసరమని, పర్యావరణహిత వినాయకుడి సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లిన విద్యార్థులను అభినందించారు. వైస్ చైర్మన్ బెర్లా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, మన సంప్రదాయాలను కాపాడుకుంటూనే ప్రకృతిని పరిరక్షించే విధంగా పండుగలను నిర్వహించాలని, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను ప్రశంసించి, వారి ప్రతిభను అభినందించారు. డైరెక్టర్ సిద్ధాల శ్రీలత మాట్లాడుతూ, పండుగల ద్వారా విద్యార్థులకు సంస్కృతి, సంప్రదాయాలు, విలువలతో పాటు సామాజిక బాధ్యతను కూడా నేర్పించవచ్చని, పర్యావరణ పరిరక్షణపై చిన్నారులు చూపిన చైతన్యం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ ఎం.ఎల్. మరియన్ మాట్లాడుతూ, విద్యార్థుల్లో సృజనాత్మకత, సంస్కృతి పట్ల గౌరవం, సామాజిక బాధ్యతను పెంపొందించేందుకు పాఠశాలలో ఇటువంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తున్నామని, వినాయక చవితి సందర్భంగా విద్యార్థులు ఇచ్చిన పర్యావరణ పరిరక్షణ సందేశం ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. భక్తి, సంస్కృతి, కళలు, పర్యావరణ చైతన్యాన్ని సమ్మిళితం చేసిన ఈ వినాయక చవితి వేడుకలు విద్యార్థులకు ఒక మధురమైన, స్ఫూర్తిదాయకమైన అనుభూతిని అందించాయి.

# హోప్ ఫౌండేషన్ చైర్మన్‌కు ఘన సన్మానం

**జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు**



**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 12:** హోప్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీ కొండ విజయ్ కుమార్ జన్మదినం, అలాగే ప్రతి శనివారం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం 201వ వారం సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. సూర్యోదయ డెవలపర్స్ మేనేజింగ్ డైరెక్టర్, వీరశైవ లింగాయత్ సమాజం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఇప్పపల్లి నరసింహులు కొండ విజయ్ కుమార్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. 201 వారాలుగా ప్రతి శనివారం అన్నదాన కార్యక్రమాన్ని కొనసాగించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బసవరాజ్, వీరన్న, అపర్ణ హిల్ పార్క్ లేక్ బ్రీజ్ సొసైటీ సభ్యులు ఎస్. శివప్రసాద్, వేణుగోపాల్, సారథి, దేవేందర్ రెడ్డి, అభినవ్ తదితరులు పాల్గొని కొండ విజయ్ కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# రూ.4.06 కోట్ల అభివృద్ధికి శ్రీకారం..

**పటాన్‌చెరులో మౌలిక వసతులకు పెద్దపీట**

**పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి**



**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 12:** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రతి వార్డును అభివృద్ధికి ప్రతీకగా తీర్చిదిద్దడంతో పాటు ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు. పటాన్‌చెరు, జేపీ కాలనీ, ముత్తంగి డివిజన్ల పరిధిలో రూ. 4.06 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలకు అవసరమైన రహదారులు, డ్రైనేజీ, తాగునీరు తదితర మౌలిక వసతులను దశలవారీగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. అనంతరం స్ప్రింగ్‌ఫీల్డ్ కాలనీ, దేవ్ ప్రైమ్ విలాస్ కాలనీలలో రక్షిత మంచినీటి సరఫరాను ప్రారంభించారు. ప్రతి కాలనీకి స్వచ్ఛమైన, రక్షిత తాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, వాటికి అనుగుణంగా అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తున్నామని గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు. నియోజకవర్గంలో మౌలిక వసతుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అమీన్పూర్ డిప్యూటీ కమిషనర్ జ్యోతి రెడ్డి, మాజీ కార్పొరేటర్లు సపానదేవ్, శంకర్ యాదవ్, మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ జెడ్పీటీసీ శ్రీకాంత్ గౌడ్, కుమార్ గౌడ్, ఈఈ సురేష్, డీఈ కృష్ణవేణి, బీఆర్ఎస్ నాయకులు గూడెం మధుసూదన్‌రెడ్డి, నర్రా బిక్షపతి, పృథ్వీరాజ్, వెంకటేష్, సందీప్, రామకృష్ణ, అంజాద్, రవి తదితరులు పాల్గొన్నారు.



## సీతారాం ఏచూరి ఆశయ సాధనకై కృషి చేద్దాం

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** సిపిఎం జాతీయ పూర్వ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి ద్వితీయ వర్ధంతి బాలాపూర్ సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో బడంగ్ పేట్ చౌరస్తా వద్ద ఏచూరి చిత్ర పటానికి పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బాలాపూర్ మండల ఇంచార్జి గోరెంకల నర్సింహా, సీనియర్ నాయకులు యాదగిరి చారి, ఎస్ఎఫ్ఐ పూర్వ సీనియర్ నాయకులు, రాజలింగం పూలమాలలు వేసి విప్లవ జోహార్లు అర్పించారు. అనంతరం జిల్లా నాయకులు, బాలాపూర్ మండల ఇంచార్జి గోరెంకల నర్సింహా, తదితరులు మాట్లాడుతూ సీతారాం ఏచురి ప్రపంచ కమ్యూనిస్ట్ మేధావి, భారతదేశ మార్క్సిస్టు సిద్ధాంతం కోసం ప్రజాస్వామ్యం సెక్యులరిజం కోసం దేశ సమైక్యత కోసం తుది శ్వాస వరకు కృషి చేయడమే కాకుండా, మతోన్మాద మనువాద శక్తులకు వ్యతిరేకంగా, ప్రజాస్వామ్య అభ్యుదయ లౌకిక శక్తులను ఏకం చేసి ఇండియా బ్లాక్ స్థాపించడంలో ప్రముఖ పాత్ర పోషించి, ప్రపంచ దేశాలలో ప్రత్యేక గుర్తింపు పొందిన మార్క్సిస్టు నేత, ఉత్తమ పార్లమెంట్ సభ్యులుగా గుర్తింపు పొందారని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలాపూర్ మండల కమిటీ సభ్యులు శేఖర్ యాదవ్, దాసరి బాబు, దాసరి నర్సింహా, కోశాధికారి మల్లికార్జున్, కుమార్, ఆదమ్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు యువకుడి మృతి

**గణేష్ మండపం పనుల్లో విషాద ఘటన.. కట్టర్ మిషన్ జారి తీవ్ర గాయాలు**



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (తలకొండపల్లి):** గణేష్ పండుగ ఏర్పాట్లలో భాగంగా మండపం పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు కట్టర్ మిషన్ జారి యువకుడు మృతి చెందిన విషాద ఘటన రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. తలకొండపల్లి ఇన్‌స్పెక్టర్ వి.జానకిరామ్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. వెల్జాల్ గ్రామానికి చెందిన కూరకుల రాఘవేందర్ (23) ప్లంబర్‌గా పనిచేస్తున్నాడు. రాబోయే గణేష్ పండుగ సందర్భంగా శనివారం మధ్యాహ్నం సమయంలో తన ఇంటి ముందున్న హనుమాన్ ఆలయం వద్ద గణేష్ మండపం ఏర్పాటుకు తన అన్న ఆంజనేయులు, బాబాయ్ లక్ష్మయ్య, మామ మల్లేష్‌లతో కలిసి కట్టెలను సరిచేస్తున్నాడు. ఈ క్రమంలో రాఘవేందర్ మండపంపైకి ఎక్కి కట్టెలను కట్టర్ మిషన్‌తో కట్ చేస్తుండగా మిషన్ ప్రమాదవశాత్తు జారింది. దీంతో అతడి కుడిచేయి మోచేతి వద్ద తీవ్ర రక్తగాయమైంది. గాయంతో బ్యాలెన్స్ తప్పి కిందపడగా, అదే సమయంలో కట్టర్ మిషన్ అతడి ఛాతిపై పడటంతో తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి తల్లి కూరకుల సావిత్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు. మృతదేహానికి పంచనామా నిర్వహించిన అనంతరం పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

# వినాయక చవితి ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించాలి

**మత సామరస్యాన్ని కాపాడాలి..**

**నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు**

**గణేష్ మండపాల నిర్వాహకులు పోలీస్ పోర్టల్‌లో ముందస్తు సమాచారం ఇవ్వాలి**

**పీస్ కమిటీ సమావేశంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్**




**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 12:** వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా వ్యాప్తంగా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. సంగారెడ్డి జిల్లా జెడ్‌పీ హాల్‌లో వివిధ కుల, మతాలకు చెందిన పెద్దలు, గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులతో నిర్వహించిన పీస్ కమిటీ సమావేశంలో ఎస్పీ మాట్లాడారు. ఒకరి మత సంప్రదాయాలను మరొకరు గౌరవించినప్పుడే మత సామరస్యం నెలకొంటుందని ఎస్పీ అన్నారు. ఇతరుల మనోభావాలను దెబ్బతీసేలా పాటలు, వ్యాఖ్యలు చేయరాదని, సోషల్ మీడియాలో వచ్చే పుకార్లు, నిర్ధారణ లేని ఫార్వర్డ్ మెసేజ్‌లను నమ్మవద్దని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే పోస్టులు, వ్యాఖ్యలు చేయకుండా యువత అప్రమత్తంగా ఉండాలని కోరారు. వినాయక ప్రతిమను ప్రతిష్ఠించదలచిన ప్రతి ఒక్కరూ తెలంగాణ పోలీస్ పోర్టల్ ద్వారా ముందస్తు సమాచారం అందించాలని ఎస్పీ సూచించారు. మండపం ఏర్పాటు చేసే ప్రదేశం, నిమజ్జనం తేదీ, సమయం, మార్గం తదితర వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని తెలిపారు. మండపాలను రహదారులు, కాలిబాటలు, ప్రజల రాకపోకలకు ఆటంకం కలిగించే ప్రదేశాల్లో ఏర్పాటు చేయరాదని స్పష్టం చేశారు. భద్రత కోసం ప్రతి మండపం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, రాత్రివేళ కనీసం ఇద్దరు లేదా ముగ్గురు వాలంటీర్లు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని సూచించారు. అధిక శబ్దంతో కూడిన లౌడ్‌స్పీకర్లు, డీజేలకు అనుమతి లేదని ఎస్పీ స్పష్టం చేశారు. నిబంధనలకు అనుగుణంగా మైకులు, స్పీకర్లను ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు మాత్రమే వినియోగించాలని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించి డీజేలు ఏర్పాటు చేస్తే మండప నిర్వాహకులతో పాటు డీజే యజమానులపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండపాల వద్ద విద్యుత్ శాఖ అనుమతి తప్పనిసరిగా పొందాలని, భారీ వర్షాల నేపథ్యంలో షార్ట్‌సర్క్యూట్ ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. టపాకాయలు, మందుగుండు సామగ్రిని మండపాల వద్ద నిల్వ చేయరాదన్నారు. ఇసుక బస్తాలు, నీటి డ్రమ్ములు, అత్యవసర లైట్లు వంటి భద్రతా సామగ్రిని సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. పాఠశాలలు, కళాశాలలు, ఆసుపత్రులు, కార్యాలయాలు, ప్రార్థనా మందిరాల సమీపంలో అధిక శబ్దంతో లౌడ్‌స్పీకర్లు ఏర్పాటు చేయరాదని సూచించారు. బలవంతంగా చందాలు వసూలు చేయడం, లక్కీ డ్రాలు నిర్వహించడం, మత్తు పదార్థాలు సేవించడం, జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడరాదన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయక విగ్రహాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, భారీ విగ్రహాల పరిమాణంలో సాధ్యమైనంతవరకు పరిమితులు పాటించాలని కోరారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే డయల్-112కు లేదా సంబంధిత పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని ఎస్పీ సూచించారు. వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రజలు, గణేష్ ఉత్సవ కమిటీలు, వివిధ మతాల పెద్దలు పోలీసు శాఖకు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో సంగారెడ్డి డీఎస్పీ, టీపీసీసీ కార్యదర్శి తోపాజీ అనంత కిషన్, మున్సిపల్ కౌన్సిలర్ కూన సంతోష్, రెవెన్యూ శాఖకు చెందిన జైరామ్, మున్సిపల్ శాఖకు చెందిన జైరాం, డీఎంహెచ్ఓ డాక్టర్ ప్రవీణ్ కుమార్, వివిధ కుల, మతాలకు చెందిన పెద్దలు, గణేష్ మండప నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మండపాల నిర్వాహకులతో సమావేశం..!!

**శాంతియుతంగా ఉత్సవాలు నిర్వహించాలి: మహాదేవ్‌పూర్ పోలీసులు**



**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ జిల్లా మహాదేవ్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు మండపాల నిర్వాహకులతో పోలీసులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవాల నిర్వహణపై పలు ముఖ్యమైన సూచనలు చేశారు. గణేష్ మండపాల ఏర్పాటు కోసం నిర్వాహకులు తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో ఇంటిమేషన్ ఫామ్ నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రతి మండపం వద్ద సైబర్ క్రైమ్ అవగాహన ఫ్లెక్సీతో పాటు అత్యవసర ఫోన్ నంబర్లను అందరికీ కనిపించేలా ఏర్పాటు చేయాలన్నారు. అధిక శబ్దంతో సౌండ్ సిస్టమ్ వినియోగించకుండా నిబంధనలు పాటించాలని, మండపాల వద్ద భక్తి పాటలు మాత్రమే ప్రసారం చేయాలని తెలిపారు. రాత్రి వేళల్లో కనీసం ముగ్గురు వ్యక్తులు మండపం వద్ద ఉండి భద్రతను పర్యవేక్షించాలని సూచించారు. మండపాల ఏర్పాటుతో ట్రాఫిక్‌కు, ప్రజల రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసులు కోరారు. గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు పోలీసులకు నిర్వాహకులు పూర్తిస్థాయిలో సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# సెల్ఫీ వీడియో విత్ మట్టి వినాయకుడు" కార్యక్రమం ప్రారంభం

**క్రైమ్ మిర్రర్ శేరిలింగంపల్లి:** పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక విగ్రహాల వినియోగాన్ని ప్రోత్సహిస్తూ "సెల్ఫీ వీడియో విత్ మట్టి వినాయకుడు" కార్యక్రమాన్ని కాంగ్రెస్ నేత మిరియాల ప్రీతమ్ ఆధ్వర్యంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. సెప్టెంబర్ 14 నుండి 22 వరకు మట్టి వినాయకుడితో సెల్ఫీ వీడియో పంపిన వారికి శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ఆధ్వర్యంలో



సెప్టెంబర్ 26న లక్కీ డ్రా నిర్వహించనున్నారు. బహుమతులు : 1వ బహుమతి రూ. 35,000, 2వ బహుమతి రూ. 20,000, 3వ బహుమతి రూ. 15,000, తదుపరి 10 మందికి ప్రెషర్ కుక్కర్లు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బిల్డింగ్ ఫెడరేషన్ సలహాదారుడు మిరియాల రాఘవరావు, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరగాలి : ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్

- నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు
- మండపాల వద్ద నిఘా, డీజేలకు అనుమతి లేదు: ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్
- పోలీసులకు సహకరించాలి అని విజ్ఞప్తి




**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో గణేష్ విగ్రహాల ప్రతిష్ఠాపన, ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించాలని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ సూచించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉత్సవ నిర్వాహకులు, ప్రజలు పోలీస్ శాఖ సూచించిన నిబంధనలు, మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. గణేష్ విగ్రహాల ప్రతిష్ఠాపనకు పోలీస్ అనుమతి కోసం తెలంగాణ పోలీస్ వెబ్‌సైట్‌లో పూర్తిగా నింపిన సమాచార పత్రాన్ని ఆన్‌లైన్‌లో సమర్పించాలని సూచించారు. ప్రతిష్ఠాపన స్థలం, తేదీతో పాటు నిమజ్జన తేదీ, సమయం, ఊరేగింపు మార్గం, నిమజ్జన ప్రదేశం వివరాలను స్పష్టంగా పేర్కొనాలని తెలిపారు. విగ్రహ ప్రతిష్ఠాపన స్థల యజమాని నుంచి నిరభ్యంతర ధ్రువపత్రం తప్పనిసరిగా పొందాలని, ప్రైవేట్ లేదా ప్రభుత్వ స్థలం అయినా ఈ నిబంధన వర్తిస్తుందని స్పష్టం చేశారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగని, ప్రజా శాంతిభద్రతలకు ముప్పు లేని ప్రదేశాల్లోనే విగ్రహాలను ప్రతిష్ఠించాలని సూచించారు. మండపాల్లో అనధికారిక విద్యుత్ కనెక్షన్లు వినియోగించరాదని, అధికారికంగా విద్యుత్ కనెక్షన్ పొందాలని తెలిపారు. లౌడ్‌స్పీకర్ల వినియోగాన్ని రెండు పెట్టె తరహా స్పీకర్లకు మాత్రమే పరిమితం చేయాలని, డీజేలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. రాత్రి పది గంటల నుంచి ఉదయం ఆరు గంటల వరకు లౌడ్‌స్పీకర్లు, ప్రజా ప్రసార వ్యవస్థలను వినియోగించరాదని సూచించారు. ప్రతి గణేష్ మండపం వద్ద నిఘా కెమెరాలు, వీడియో కెమెరాలు ఏర్పాటు చేసి నిరంతరం పనిచేసేలా చూడాలని ఎస్పీ తెలిపారు. ఉత్సవాల సందర్భంగా అసభ్యకర నృత్యాలు, అభ్యంతరకర పాటలు, కార్యక్రమాలు నిర్వహించరాదని, భక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలను ప్రోత్సహించాలని సూచించారు.

### సైబర్ మోసాలపై అవగాహన కల్పించాలి..

ప్రతి గణేష్ మండపం వద్ద సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, డిజిటల్ చెల్లింపుల భద్రతపై అవగాహన పోస్టర్లు ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖ సూచించింది. రహస్య సంకేతాలు, వ్యక్తిగత గుర్తింపు సంఖ్యలు, పాస్‌వర్డ్‌లను ఇతరులతో పంచుకోకూడదని, అనుమానాస్పద లింకులు, ఫోన్ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు అవగాహన కల్పించాలని పేర్కొంది.

### పోలీసులకు సహకరించాలి..

గణేష్ ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాలను శాంతియుతంగా, సురక్షితంగా, సామరస్యపూర్వకంగా నిర్వహించేందుకు ఉత్సవ నిర్వాహకులు, స్థానిక ప్రజలు, సామాజిక కార్యకర్తలు, శాంతి కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించాలని జిల్లా పోలీస్ శాఖ కోరింది. ప్రజా శాంతిభద్రతలు, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, భక్తుల భద్రత విషయంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, పోలీస్ శాఖ జారీ చేసిన నిబంధనలు, సూచనలను తప్పనిసరిగా పాటించాలని విజ్ఞప్తి చేసింది.



## గణేష్ నవరాత్రుల్లో డీజేలకు అనుమతి లేదు: ఎస్ఐ జె. శ్రీధర్

**రామకృష్ణాపూర్ సెప్టెంబర్ 12 ( క్రైమ్ మిర్రర్):** రాబోయే గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని డీజే ఆపరేటర్లకు శనివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ జె. శ్రీధర్ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఉత్సవాల సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని డీజేల వినియోగంపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ జె. శ్రీధర్ మాట్లాడుతూ... గణేష్ నవరాత్రుల సమయంలో డీజేల నిర్వహణకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి లేదని స్పష్టం చేశారు. అధిక శబ్దాల వల్ల ప్రజలు, వృద్ధులు, చిన్నపిల్లలు, విద్యార్థులు ఇబ్బందులకు గురయ్యే అవకాశం ఉందని, కాబట్టి నిబంధనలు ఉల్లంఘించి అధిక శబ్దంతో డీజేలు ఏర్పాటు చేయవద్దని సూచించారు. పోలీస్ శాఖ జారీ చేసిన మార్గదర్శకాలను డీజే ఆపరేటర్లు, ఉత్సవ నిర్వాహకులు తప్పనిసరిగా పాటించాలని ఆయన కోరారు. ఎవరైనా నిబంధనలను ధిక్కరించి డీజేలు ఏర్పాటు చేస్తే, వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు. ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకునేలా పోలీస్ శాఖకు ప్రజలందరూ సహకరించాలని కోరారు.

## రామప్ప దేవాలయంను సందర్శించిన నాగపూర్ రైల్వే ఏస్పీ

**వెంకటాపూర్, క్రైమ్ మిర్రర్:** మండలంలోని పాలంపేట గ్రామంలోని రామప్ప దేవాలయంను శనివారం నాగపూర్ రైల్వే ఏస్పీ మంగేష్ షిండే కుటుంబ సమేతంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు హరిశ్ శర్మ, ఉమాశంకర్ లు వారికి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ మండపంలో ఆలయ కారయనిర్వహణ అధికారి ఇమ్మడి భాస్కర్ స్వామి వారి శేషావస్త్రాలను అందజేశారు . ఆలయ చరిత్ర, శిల్పకళ ప్రాముఖ్యత గురించి టూరిజం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ వారికి వివరించారు. ఈ సందర్బంగా వారు మాట్లడుతూ రామప్ప శిల్పకళ అద్భుతం అని అన్నారు. అనంతరం రామప్ప చెరువు సందర్శించి బోటింగ్ చేశారు. వారి వెంట ఎస్స చల్ల రాజు, టూరిస్ట్ పోలిసులు అరుణ్, శ్రీకాంత్, దేవాదాయ, పురావస్తు, టూరిజం శాఖల సిబ్బంది ఉన్నారు.



# ప్రకృతిని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలనే పూజించాలి: జిఎం ఎన్.రాధాకృష్ణ

**మందమర్రి టౌన్ సెప్టెంబర్ 12 క్రైమ్ మిర్రర్:** మందమర్రి ఏరియాలోని సిఇఆర్ క్లబ్‌లో శనివారం వినాయక చవితి పండుగను పురస్కరించుకొని ఉద్యోగులకు, ప్రజలకు మట్టి గణపతి విగ్రహాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ మట్టి విగ్రహాలను పంపిణీ చేశారని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో తయారు చేసిన విగ్రహాలను నీటిలో నిమజ్జనం చేయడం వల్ల జలాశయాలు తీవ్రంగా కాలుష్యం చెంది, నీటిలో జీవించే జలచరాలు నశిస్తాయని అన్నారు. ప్రకృతిని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలనే పూజించాలని కాలుష్య నివారణే ధ్యేయంగా మందమర్రి ఏరియాలో సింగరేణి యాజమాన్యం వేలాది మొక్కలను నాటిందని తెలిపారు. ఆనాడు మనం నాటిన చిన్న మొక్కలే నేడు మహావృక్షాలుగా మారి మందమర్రి పట్టణానికి స్వచ్ఛమైనప్రాణవాయువును అందిస్తున్నాయని పేర్కొన్నారు. విఘ్నేశ్వర పూజ అంటేనే ప్రకృతి ఆరాధన అని గణపతి జననం నుండి ఆయన నిమజ్జనం వరకు ప్రతి ఘట్టం ప్రకృతితోనే ముడిపడి ఉందన్నారు. వినాయకునికి సమర్పించే 21 రకాల పత్రిలు కేవలం పూజాద్రవ్యాలు మాత్రమే కావని, అవన్నీ మానవాళికి ఆరోగ్యాన్ని ఇచ్చే దివ్యమైన మూలికలని తెలిపారు. ప్రకృతి సమానత్వాన్ని, పర్యావరణ పరిరక్షణను చాటిచెప్పే వినాయక చవితి పండుగను అందరూ భక్తిశ్రద్ధలతో,పర్యావరణహితంగా జరుపుకొని ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులు పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జిఎం జి ఎల్ ప్రసాద్, శాంతి ఖనీ ఏజెంట్ సంతోష్ కుమార్, డిజిఎం పర్సనల్ సిహెచ్. అశోక్, మందమరి ఏరియా ఏఐటీయూసీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ, సిపిఐ తెలంగాణ రాష్ట్ర ప్రజానాట్యమండలి కౌన్సిల్ మెంబర్ ఈ రాజేశ్వరరావు,ఎన్విరాన్మెంట్ అధికారి వెంకట్ రెడ్డి , సీనియర్ పిఓ సత్యనారాయణ ,అధికారులు, గుర్తింపు సంఘాల ప్రతినిధులు, ఉద్యోగులు, మహిళలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# చేయూత పెన్షన్లకు సెప్టెంబర్ 15 వరకు దరఖాస్తుల స్వీకరణ

### తలకొండపల్లిలో సెప్టెంబర్ 16 నుంచి ఇంటింటా పెన్షన్ వెరిఫికేషన్



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (తలకొండపల్లి):** తలకొండపల్లి గ్రామపంచాయతీ పరిధిలో చేయూత పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి ఇళ్లకు ఈ నెల 16వ తేదీ నుంచి పెన్షన్ వెరిఫికేషన్ అధికారులు ఇంటింటికీ వెళ్లి విచారణ చేపట్టనున్నట్లు గ్రామ సర్పంచ్ కటికెల శేఖర్ యాదవ్ తెలిపారు. దరఖాస్తుదారులు విచారణ సమయంలో సంబంధిత ధ్రువపత్రాలతో పాటు భూమి పాస్‌బుక్‌ను అధికారులకు తప్పనిసరిగా చూపించాలని సూచించారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న వారితో పాటు వితంతువులు, వికలాంగులు, కల్లుగీత కార్మికులు, చేనేత కార్మికులు, డయాలసిస్ బాధితులు, ఎయిడ్స్ బాధితులు, ఒంటరి మహిళలు తదితర అర్హులైన వారు ఎవరైనా ఇప్పటివరకు దరఖాస్తు చేసుకోకపోతే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కోరారు. పెన్షన్ దరఖాస్తులకు సెప్టెంబర్ 15వ తేదీ చివరి గడువు అని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ గడువులోగా దరఖాస్తు చేసుకుని ప్రభుత్వ సంక్షేమ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కటికెల శేఖర్ యాదవ్ విజ్ఞప్తి చేశారు.

# కొండాపూర్ లో గ్రేటర్ వెస్ట్ సిటీ బిల్డర్స్ అసోసియేషన్ జనరల్ బాడీ మీటింగ్

**క్రైమ్ మిర్రర్ కొండాపూర్ :** కొండాపూర్ లోని శుభం గ్రాండ్ హోటల్ లో గ్రేటర్ వెస్ట్ సిటీ బిల్డర్స్ అసోసియేషన్ జనరల్ బాడీ మీటింగ్ నిన్న ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి అసోసియేషన్ చైర్మన్ మిరియాల రాఘవరావు అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం రియల్ ఎస్టేట్ మార్కెట్ మందగమనంలో ఉన్నా, ఇప్పుడు స్థలాలు కొనుగోలు చేసి పెట్టుకుంటే రానున్న ఒకటి, రెండు సంవత్సరాల్లో మార్కెట్ భారీగా పెరుగుతుందని తెలిపారు. 22ఏ అంశం వల్ల రియల్ ఎస్టేట్ రంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. అసోసియేషన్ ప్రెసిడెంట్ కె. రాజా రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం 22ఏ పై తక్షణమే దృష్టి సారించి బిల్డర్లు, గృహ యజమానుల సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. జనరల్ సెక్రటరీ పి.బి.ఎస్. విశ్వనాథ్ మాట్లాడుతూ బిల్డర్ల సమస్యలపై ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి రిప్రజెంటేషన్లు ఇస్తున్నామని, ముఖ్యంగా జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ అనుమతులున్న లేఅవుట్లలో కూడా 22ఏ వల్ల కలుగుతున్న ఇబ్బందులపై రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందజేశామని తెలిపారు. వైస్ చైర్మన్ సమ్మెట ప్రసాద్, ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ స్వప్న శ్రీనివాస్ మాట్లాడుతూ చిన్న బిల్డర్ల సమస్యలను ప్రభుత్వం అర్థం చేసుకోవాలని, ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. అనంతరం ఇటీవల ఆత్మహత్య చేసుకున్న రియల్ ఎస్టేట్ వ్యాపారి బాణాల రామ్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని సభ్యులు మౌనం పాటించారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం రియల్ ఎస్టేట్ రంగాన్ని కాపాడాలని కోరారు. ఈ సమావేశానికి సుమారు 125 మంది బిల్డర్లు హాజరయ్యారు.




# పేదోడి కళ్లలో వెలుగులే లక్ష్యం: సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

### కడ్తాల్‌లో రెండో రోజూ విశేష స్పందన.. 520 మందికి కంటి పరీక్షలు

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (కడ్తాల్):** కడ్తాల్ పట్టణంలోని ఎం.బి.ఏ. గార్డెన్‌లో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, టాస్క్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో శంకర నేత్రాలయ, చెన్నైకు చెందిన ప్రముఖ కంటి వైద్య నిపుణులతో నిర్వహిస్తున్న ఆరో మెగా ఉచిత కంటి వైద్య శిబిరానికి రెండో రోజూ విశేష స్పందన లభించింది. రెండో రోజు 800 మందికి పైగా ప్రజలు శిబిరాన్ని సందర్శించగా, 520 మందికి పైగా ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. అవసరమైన 290 మందికి ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేయగా, కంటి శుక్లాల సమస్య ఉన్న 26 మందిని ఉచిత శస్త్రచికిత్సలకు ఎంపిక చేశారు. శిబిరాన్ని రెండో రోజు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సందర్శించి ప్రజలకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. శిబిరానికి వచ్చిన ప్రజలతో మాట్లాడి కంటి పరీక్షల ప్రక్రియ, వైద్యుల సూచనలు, అందుతున్న సేవలపై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం శంకర నేత్రాలయ వైద్య నిపుణులతో మాట్లాడి ఇప్పటివరకు గుర్తించిన కంటి సమస్యలు, శస్త్రచికిత్సలకు ఎంపికైన వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. శిబిరానికి వచ్చే ప్రతి ఒక్కరికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన వైద్య సేవలు అందించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. కంటి సమస్య చిన్నదైనా, పెద్దదైనా ఆర్థిక పరిస్థితుల కారణంగా ఎవరూ వైద్యానికి దూరం కాకూడదన్నారు. ముఖ్యంగా పేద ప్రజలకు కంటి వైద్యం అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతోనే ఉచిత కంటి వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. కేవలం కంటి పరీక్షలకే పరిమితం కాకుండా అవసరమైన వారికి ఉచిత కంటి అద్దాలు, కంటి శుక్లాల శస్త్రచికిత్సలు, తదుపరి వైద్య సేవలు అందించేలా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. రెండు రోజుల్లో 1,400 మందికి పైగా ప్రజలు శిబిరాన్ని సందర్శించగా, 870 మందికి పైగా ఉచిత కంటి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు.



500 మందికి పైగా ఉచిత కంటి అద్దాలు పంపిణీ చేయడంతో పాటు, 56 మందిని కంటి శుక్లాల శస్త్రచికిత్సలకు ఎంపిక చేసినట్లు వెల్లడించారు. "పేదోడి కళ్లలో వెలుగులు నింపడమే మా సేవా సంకల్పం. ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన సేవా కార్యక్రమాలకు భవిష్యత్తులోనూ మరింత ప్రాధాన్యత ఇస్తాం. ప్రజలకు అవసరమైన చోట, అవసరమైన సమయంలో అండగా నిలవడమే ఐక్యత ఫౌండేషన్ లక్ష్యం" అని రాఘవేందర్ రెడ్డి తెలిపారు.

**సెప్టెంబర్ 19 వరకు వైద్య సేవలు...**

కడ్తాల్‌లో కొనసాగుతున్న ఆరో మెగా ఉచిత కంటి వైద్య శిబిరంలో సెప్టెంబర్ 16 వరకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించనున్నారు. సెప్టెంబర్ 15 నుంచి 19 వరకు అవసరమైన వారికి ఉచిత కంటి శుక్లాల శస్త్రచికిత్సలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కడ్తాల్ మండలంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని కంటి సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరూ శిబిరానికి హాజరై ఉచితంగా కంటి పరీక్షలు చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దేవేందర్, రమేష్ యాదవ్, సీనియర్ నాయకులు ర్యాలయ్య గౌడ్, నాయకులు నరసింహ గౌడ్, ఫౌండేషన్ ప్రతినిధి తల్లోజు రఘు, ఎగిరిశెట్టి లింగం, రచ్చ శ్రీరాములు, నరేందర్ గౌడ్, కొండల్ యాదవ్, శ్రీపతి, శేఖర్, శ్రీను, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# రామప్ప దేవాలయంను సందర్శించిన ఎంసిహెచ్ ఆర్ డి లో శిక్షణ పొందుతున్న గ్రూప్ 2 అధికారులు


**వెంకటాపూర్, క్రైమ్ మిర్రర్ :** మండలం లోని పాలంపేట గ్రామంలోని రామప్ప దేవాలయాన్ని శనివారం హైదరాబాద్ లోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో శిక్షణ పొందుతున్న గ్రూప్ 2 అధికారులు భారత్ దర్శన్ లో భాగంగా రామప్ప దేవాలయంను దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు హరీష్ శర్మ, ఉమాశంకర్ వారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. వారికి అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ కుసుమ సూర్య కిరణ్, టూరిజం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ లు ఆలయ చరిత్ర, శిల్పకళ వైభవం గురించి వివరించారు. అనంతరం రామప్ప చెరువును సందర్శించి బోటింగ్ చేశారు. వారి వెంట ఈవో ఇమ్మడి భాస్కర్, ఎంసిహెచ్‌ఆర్డి అధికారులు,, టూరిస్ట్ పోలీసులు



అరుణ్, శ్రీకాంత్, రెవెన్యూ, పురావస్తు, దేవాదాయ, టూరిజం శాఖల సిబ్బంది తదితరులు ఉన్నారు.

# మైహోమ్ జువెల్‌లో సొసైటీ సభ్యుల ఆందోళన....

**క్రైమ్ మిర్రర్ మియాపూర్:** మదీనగూడలోని మైహోమ్ జువెల్ అపార్ట్‌మెంట్స్‌లో శనివారం సొసైటీ సభ్యులు క్లబ్‌హౌస్ వద్ద ఆందోళన చేపట్టారు. ప్రస్తుత కమిటీ ఏ క్ ఎ్ క్ ం గా




వ్యవహరిస్తోందని ఆరోపించారు. సొసైటీలో 2,016 మంది ఓనర్లు ఉండగా, యాజమాన్య హక్కులు లేని 869 మందిని అక్రమంగా గ్రూపులో చేర్చారని, ఓనర్ల అనుమతి లేకుండా బైలాస్ మార్చి, నిర్ణయాలు తీసుకుని నిధులు దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. 20 శాతం అంటే 400 మంది సభ్యుల మద్దతు



లేకుండా నిర్ణయాలు తీసుకోకూడదని, కమిటీ నిబంధనలు పాటించడం లేదని తెలిపారు. ఈ విషయంపై జిల్లా సహకార అధికారికి ఫిర్యాదు చేయగా కోర్టు స్టే విధించిందని, కమిటీ వెంటనే రాజీనామా చేసి కొత్త కార్యవర్గ ఏర్పాటుకు సహకరించాలని డిమాండ్ చేశారు.

# బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

**క్రైమ్ మిర్రర్,మంగపేట:** మండలంలోని మల్లూరు,కోమటి పల్లి గ్రామాలలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన బాధిత కుటుంబాలను ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ,శ్రీ రామకృష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్ బాడిశ నాగరమేష్ పార్టీ నాయకులతో కలిసి శనివారం వారి ఇంటికి వెళ్లి పరామర్శించి మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.మల్లూరు గ్రామంలో మృతురాలు బత్తుల ఆదిలక్ష్మి దశ దినకర్మలకు ఖర్చుల నిమిత్తం పార్టీ సీనియర్ నాయకులు పూజారి శ్రీను 25 కేజీల బియ్యం బాధిత కుటుంబానికి అందజేయగా రూ.5000/-నగదును బిఆర్ఎస్ పార్టీ స్థానిక నాయకులతో కలిసి బాడిశ నాగరమేష్ అందజేశారు.అదేవిధంగా కోమటిపల్లి గ్రామంలో మృతురాలు ముద్దరబోయిన చంద్రమ్మ దశ దిన కర్మలకు రూ.5000/-నగదును వారి కుటుంబానికి నాగ రమేష్ అందజేశారు.ఈ సందర్భంగా బాడిశ నాగ రమేష్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ బాధిత కుటుంబాలకు,పేదలకు అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు.ఈ



కార్యక్రమంలో ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పూజారి శ్రీను, మండల నాయకులు కుదురుపాక చిట్టిబాబు, దామోదర్, ఆనందం,సత్తార్ సఫీ, కృష్ణ, చంద్రకాంత్ మాజీ గ్రామకమిటీ అధ్యక్షులు గొల్లపల్లి శ్రీను,సోయం ఈశ్వర్,రూప భద్రయ్య, పాండ శ్రీను,కొమరం పుల్లారావు యూత్ నాయకులు అజ్జు, నవీన్, కుమార్ మరియు సోషియల్ మీడియా వారియర్ మునిగేలా నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# చిత్రం గీసింది.. భవిష్యత్తుకు బాట వేసింది

**భూమి సమస్య పరిష్కారం కోసం జగ్గారెడ్డిని ఆశ్రయించిన విద్యార్థిని భవాని**

**పది రోజుల శ్రమతో రూపొందించిన థ్రెడ్ ఆర్ట్ చిత్రపటం బహూకరణ**

**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, సెప్టెంబర్ 12:** చదువుకోవాలనే తపనకు ఆర్థిక ఇబ్బందులు అడ్డుగా నిలిచినా.. తన లక్ష్యాన్ని చేరుకోవాలనే పట్టుదలతో ముందుకు సాగుతోంది రాయికోడ్ మండలం కప్పాడ్ గ్రామానికి చెందిన విద్యార్థిని భవాని. కుటుంబానికి చెందిన రెండున్నర ఎకరాల భూమి సమస్య పరిష్కారమైతే తన చదువును కొనసాగించవచ్చనే ఆశతో కాంగ్రెస్ నాయకుడు జగ్గారెడ్డిని కలిసి తన సమస్యను వివరించింది. భవాని మోడల్ స్కూల్లో విద్యాభ్యాసం పూర్తి చేసి ప్రస్తుతం అసోసియేటెడ్ చార్టర్డ్ సర్టిఫైడ్ అకౌంటెంట్ కోర్సు చదువుతోంది. ఇప్పటికే ఫస్ట్ లెవల్ పూర్తి చేసింది. అయితే కుటుంబ ఆర్థిక పరిస్థితులు అనుకూలించకపోవడంతో గత ఆరు నెలలుగా చదువుకు దూరంగా స్వగ్రామంలోనే ఉంటోంది. భవాని కుటుంబానికి రెండున్నర ఎకరాల భూమి ఉండగా, గత 12 ఏళ్లుగా వివాదంలో ఉంది. ఈ సమస్య రెవెన్యూ అధికారుల వద్ద పెండింగ్‌లో ఉండటంతో భూమిని విక్రయించలేని పరిస్థితి నెలకొంది. కుటుంబంలో ముగ్గురు ఆడపిల్లలు ఉండటంతో ఒకవైపు అక్క వివాహం, మరోవైపు తన చదువు కొనసాగింపు కోసం ఆ భూమిపైనే కుటుంబం ఆశలు పెట్టుకుంది. ఆర్థిక ఇబ్బందుల కారణంగా చదువు మానేయాలని తండ్రి సూచించినప్పటికీ.. భవాని మాత్రం చదువును మధ్యలో ఆపేందుకు సిద్ధపడలేదు. భూమి సమస్య పరిష్కారమైతే వచ్చిన ఆర్థిక సహాయంతో చదువును తిరిగి కొనసాగించి తన లక్ష్యాన్ని చేరుకోవాలని నిర్ణయించుకుంది. జగ్గారెడ్డిని కలిసినప్పుడు తనవంతుగా ప్రత్యేకమైన బహుమతి ఇవ్వాలని భావించిన భవాని, చిన్నప్పటి నుంచే ఉన్న ఆర్ట్ పట్ల ఆసక్తితో థ్రెడ్ ఆర్ట్‌ను ఇంటర్నెట్ ద్వారా నేర్చుకుంది. అనంతరం పది రోజుల పాటు శ్రమించి జగ్గారెడ్డి చిత్రపటాన్ని రూపొందించింది. తన గ్రామానికి చెందిన



పరిచయస్తుల సహకారంతో సంగారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు చేర్యాల ఆంజనేయులు, చిమ్నాపూర్ ప్రకాష్, పాస్టర్ మోజెస్‌ను సంప్రదించిన శివాని.. శనివారం తల్లిదండ్రులతో కలిసి జగ్గారెడ్డిని కలిసింది. తాను పది రోజుల పాటు కష్టపడి రూపొందించిన థ్రెడ్ ఆర్ట్ చిత్రపటాన్ని ఆయనకు అందజేసింది. చిత్రపటం వెనుక ఉన్న తన కుటుంబ పరిస్థితిని భవాని వివరించగా, జగ్గారెడ్డి ఆమెతో ఆప్యాయంగా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. తల్లిదండ్రులకు చెందిన రెండున్నర ఎకరాల భూమి సమస్య రెవెన్యూ అధికారుల వద్ద పెండింగ్‌లో ఉందని ఆమె వివరించింది. ఆ సమస్య పరిష్కారమైతే తిరిగి చదువును కొనసాగించి తన లక్ష్యాన్ని చేరుకుంటానని తెలిపింది. భవాని పరిస్థితిని తెలుసుకున్న జగ్గారెడ్డి.. భూమి సమస్యపై సంగారెడ్డి కలెక్టర్ ప్రతీక్ జైన్‌తో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. చదువు మధ్యలో ఆగిపోకుండా లక్ష్యాన్ని చేరుకునేలా ముందుకు సాగాలని భవానిని ప్రోత్సహించారు. ఒక చిత్రపటం బహూకరించేందుకు వెళ్లిన భవాని.. తన భవిష్యత్తుపై భరోసాతో తిరిగి రావడం ఈ కలయికకు ప్రత్యేకతగా నిలిచింది. చేతిలోని థ్రెడ్ ఆర్ట్ ఒక బహుమతే అయినా.. దాని వెనుక చదువుకోవాలనే తపన, కుటుంబాన్ని ఆదుకోవాలనే బాధ్యత, సమస్యను పరిష్కరించుకోవాలనే పట్టుదల కనిపించాయి.

# మియాపూర్ లో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ....

**క్రైమ్ మిర్రర్ మియాపూర్:** పర్యావరణ పరిరక్షణలో భాగంగా యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మియాపూర్ పరిధిలోని ప్రజయ్ షెల్టర్స్, శ్రీరంగాపురం కాలనీల్లో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ ఘనంగా జరిగింది.ప్రజయ్ షెల్టర్స్ లో జరిగిన కార్యక్రమానికి శేర్లింగంపల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై విగ్రహాలను పంపిణీ చేశారు. మట్టి వినాయకుడిని పూజించడం ద్వారా కాలుష్యాన్ని తగ్గించాలని పిలుపునిచ్చారు. శ్రీరంగాపురం కాలనీలో అసోసియేషన్ అధ్యక్షులు కేశవరావుతో కలిసి యలమంచి ఉదయ్ కిరణ్ పంపిణీ చేశారు. "మట్టి వినాయకుడిని పూజిద్దాం - పర్యావరణాన్ని పరిరక్షిద్దాం" అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక నాయకులు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## రామప్ప దేవాలయం అభివృద్ధి పనులను పరిశీలించిన పురావస్తు శాఖ అధికారులు

**వెంకటాపూర్, క్రైమ్ మిర్రర్ :** మండలంలోని పాలంపేట గ్రామంలోని రామప్ప దేవాలయంను శనివారం కన్సర్వేషన్ డైరెక్టర్ శ్రవణ్ కుమార్, సూపరెండెంట్ నిఖిల్ దాస్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు హరీశ్ శర్మ, ఉమాశంకర్ లు వారికి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ మండపంలో ఆలయ కారయనిర్వహణ అధికారి ఇమ్మడి భాస్కర్ వారిని శాలువాలతో సన్మానించి, ప్రసాదాలను అందజేశారు. ఆలయ చరిత్ర, శిల్పకళ ప్రాముఖ్యత గురించి టూరిజం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ వారికి వివరించారు. ఈ సందర్భంగా వారు ఇటీవల పునరుద్ధరణ చేసిన సోమసూత్రం, ఆలయంలో జరుగుతున్న పనులను పరిశీలించారు. వారి వెంట డీఈ కృష్ణ చైతన్య, సీఏ లు మల్లేష్ అజిత్, వంశీ కృష్ణ, కో ఆర్డినేటర్ కుమారస్వామి , టూరిస్ట్ పోలీసులు , దేవాదాయ, పురావస్తు, టూరిజం శాఖల సిబ్బంది ఉన్నారు.

# ఘనంగా కొండా విజయ్ జన్మదిన వేడుకలు...

**మెగా రక్తదాన శిబిరం.....**

**క్రైమ్ మిర్రర్ :** శేరిలింగంపల్లి హఫీజ్‌పేట్ డివిజన్ హుడా కాలనీలో హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్ కుమార్ జన్మదినం సందర్భంగా మెగా రక్తదాన, అన్నదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పీఏసీ చైర్మన్, శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ... కొండా విజయ్ ను శాలువాతో సత్కరించి, కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రక్తదానం చేసిన వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ కొండా విజయ్ సామాజిక బాధ్యతతో చేస్తున్న సేవలు అభినందనీయమని, ఆయన జన్మదినాన్ని పురస్కరించుకుని రక్తదాన శిబిరం నిర్వహించడం గొప్ప విషయమని కొనియాడారు. శిబిరంలో సుమారు 115 మంది రక్తదానం చేశారని తెలిపారు. రక్తదానం అన్ని దానాల కన్నా గొప్పదని, తలసేమియా బాధితులు, గర్భిణులు, ప్రమాద బాధితులకు రక్తం అవసరం ఉంటుందని, ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు హమీద్ పటేల్, ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



